హైదరాబాద్ వార్త

# బడి బస్సు భద్రమేనా?

-గడువు ముంచుకొస్తున్నా నిద్రలేవరే !
-తెరుచుకోనున్న స్కూళ్లు, కాలేజీలు
-బస్సుల ఫిట్‌నెస్ పరీక్షల్లో జాప్యం
-ఆ దిశగా దృష్టి సారించని ఆర్టీఏ




హైదరాబాద్, జూన్ 5 ప్రభాతవార్త

పాఠశాలలు, కళాశాలలు త్వరలో తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో.. ప్రతి ఏటా విద్యా సంస్థల ప్రారంభానికి ముందు అంటే మే నెలలోనే అన్ని బడి బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఫిట్‌నెస్‌ను ధ్రువీకరించే రవాణాశాఖ ఈసారి ఆ దిశగా దృష్టి సారించలేదు. కేవలం బస్సుల కండీషన్‌ను పరిశీలించడమే కాకుండా పిల్లల భద్రతపై విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, డ్రైవర్లకు అవగాహ కల్పించేందుకు ఆర్టీఏ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలి. కానీ.. బడి పిల్లల భద్రతలో ఎంతో కీలకమైన ఈ ప్రక్రియ కొంతకాలంగా మొక్కుబడిగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ప్రతి సంవత్సరం ఎక్కడో ఒక చోట స్కూల్ బస్సులు ప్రమాదానికి గురవుతూనే ఉన్నాయి. బస్సుల నిర్వహణలో విద్యా సంస్థల నిర్లక్ష్యం, డ్రైవర్ల అజాగ్రత్త, అంటెడర్లు లేకపోవడం వంటి కారణాలతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి బస్సులో అటెండర్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన కొన్ని చోట్ల అమలు కావడం లేదు. బస్సు ముందూ వెనుకా ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే ముందుకు కదిలించాల్సి ఉండగా కొందరు డ్రైవర్లు ఈ చిన్న జాగ్రత్త పాటించకపోవడంతో గతంలో పలుచోట్ల ప్రమాదాలు జరిగాయి. ఇటువంటి అంశాల్లో అప్రమత్తం చేయవలసిన రవాణాశాఖ ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం శోచనీయం.

**10 వేలకుపైగా...**

స్కూళ్లు, ఇంజనీరింగ్ కళాశాలలు తదితర విద్యా సంస్థల్లో చదువుకొనే విద్యార్థుల రవాణా సదుపాయం కోసం సుమారు 10వేలకు పైగా బస్సులు ఉన్నాయి. నిత్యం లక్షలాది మంది ఈ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కాలం చెల్లిన బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టినప్పటికీ.. ఇంకా కొన్ని చోట్ల 15 ఏళ్లు దాటిన వాహనాలు ఉన్నట్లు సమాచారం. కొంతమంది మోటారు వాహన తనిఖీ అధికారులు నిర్వహించే ఉత్తుత్తి తనిఖీలతో కాలం చెల్లినవి కూడా యథేచ్ఛగా రోడ్డెక్కుతున్నాయి. మరోవైపు సామర్థ్యం లేని బస్సులకు సైతం ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

**ఈ నిబంధనలు తప్పనిసరి..**

- బస్సు పసుపు రంగులో ఉండాలి. విద్యార్థులు బస్సులోకి ఎక్కడం, దిగడం డ్రైవర్‌కు స్పష్టంగా కనిపించేలా కన్వెక్స్ క్రాస్ వ్యూ అద్దాలుండాలి.
- బస్సు లోపలి భాగంలో పెద్ద పారదర్శకమైన అద్దం ఏర్పాటు చేయాలి. దీనివల్ల లోపల ఉన్న పిల్లలు కూడా డ్రైవర్‌కు కనిపిస్తారు.
- బస్సు ఇంజిన్ కంపార్ట్‌మెంట్‌లో ఒక అగ్ని మాపక యంత్రం (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్) పొడి అందుబాటులో ఉండాలి. అత్యవసర ద్వారం ఉండాలి. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలి.
- సదరు పాఠశాల / కళాశాల పేరు, టెలిఫోన్, మొబైల్ నంబర్లు, పూర్తి చిరునామా బస్సుకు ఎడమవైపున ముందుభాగంలో రాయాలి.
- వాహనానికి నాలుగువైపులా పై భాగం మూలాల్లో (రూఫ్‌పై కాదు) బయటివైపు యాంబర్ (గాఢ పసుపు పచ్చ) రంగు ఫ్లాపింగ్ లైట్లను ఏర్పాటు చేయాలి. పిల్లలు దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు ఈ లైట్లు వెలుగుతూ ఉండాలి.
- సదరు వాహనం స్కూల్ బస్సు అని తెలిసేలా ముందుభాగంలో పెద్ద బోర్డుపై 250ఎంఎంకు తగ్గని విధంగా ఇద్దరు విద్యార్థులు (ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) నల్లరంగులో చిత్రించి ఉండాలి. ఆ చిత్రం కింద 'స్కూల్ బస్సు' లేదా 'కళాశాల బస్సు' అని నల్ల రంగులో కనీసం 100 ఎంఎం సైజు అక్షరాల్లో రాయాలి. అక్షరాల గాఢత సైజు కనీసం 11 ఎంఎం ఉండాలి.
- బస్సు తలుపులు సురక్షితమైన లాకింగ్ సిస్టమ్‌తో ఉండాలి. సైడ్ విండోలకు అడ్డంగా 3 లోహపు కడ్డీలను ఏర్పాటు చేయాలి. సీటింగ్ సామర్థ్యం కంటే ఎక్కువ మందిని తీసుకెళ్లొద్దు.

**డ్రైవర్ల అర్హతలివీ...**

- డ్రైవర్ వయసు 60 ఏళ్లకు మించొద్దు. పాఠశాల యాజమాన్యం ప్రతి డ్రైవర్ ఆరోగ్య పట్టికను విధిగా నిర్వహించాలి. యాజమాన్యం తమ సొంత ఖర్చుతో డ్రైవర్లకు ప్రతి 3 నెలలకోసారి రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు చేపట్టాలి.
- డ్రైవర్‌ను నియమించేందుకు ముందు అతని అర్హతలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అంశాలపై సంబంధిత ఆర్టీఏ అధికారులను సంప్రదించాలి.
- బస్సు డ్రైవింగ్‌లో కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి. డ్రైవర్, అటెండర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి.

# సన్నబియ్యానికి సర్వర్ కష్టాలు..

-రేషన్ షాపుల ముందు గంటలకొద్దీ క్యూ
-ఒక్కో లబ్దిదారుడికి 15నిమిషాల సమయం
-మూడునెలల బియ్యానికి ఆరుసార్లు వేలిముద్రలు
-తీవ్రంగా ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు


మన్సూరాబాద్‌లోని ఓరేషన్‌షాప్ ముందు లబ్దిదారుల క్యూలైన్

హైదరాబాద్,జూన్ 5,ప్రభాతవార్త:

రేషన్ దుకాణాల పేరెత్తితో జనం విసిగిపోతున్నారు. సన్న బియ్యం కోసం గంటల తరబడి నిలబెడుతున్నారని మండిపడుతున్నారు. తెల్లవారగానే.. సంచులు పట్టుకుని బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొన్నదని భగ్గుమంటున్నారు. పనులు మానుకుని బియ్యం కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయని అసహనం వ్యక్తంచేస్తున్నారు. సాధారణంగా రేషన్ దుకాణాల వద్ద బియ్యం తీసుకునేందుకు అరగంట వరకు పట్టేదని, ఇప్పుడు గంటల తరబడి లైన్‌లలో నిలబడాల్సి వస్తున్నదని ఆగ్రహంగా చెప్తున్నారు.ఒక్కో నెల బియ్యం కోసం రెండేసి సార్లు వేలిముద్ర (థంబ్) వేయాల్సి వస్తున్నదని, మొత్తం మూడు నెలల బియ్యానికి ఆరుసార్లు థంబ్ పెట్టాల్సి వస్తున్నదని విసుగు చెందుతున్నారు. లైన్‌లో తమవంతు వచ్చాక తక్కువలో తక్కువ అరగంట సమయం తీసుకుంటున్నదని చెప్తున్నారు. సర్వర్ సరిగా పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అన్నీ కలిపి ఒకే స్లిప్పుగా ఇస్తే కొంచెమైనా ఇబ్బందులు తగ్గుతాయని అంటున్నారు. నగరవ్యాప్తంగా రేషన్ దుకాణాల ముందు భారీ ఎత్తున క్యూలు కనిపిస్తున్నాయి.ఒక్కోలబ్ధిదారుడికి సరుకులు అందించేందుకు 15 నిమిషాల సమయం అవసరమవుతున్నది. గంటకు నలుగురైదుగురికంటే ఎక్కువ మందికి సరుకులు అందించలేకపోతున్నారు. దీంతో అటు రేషన్ డీలర్లు, ఇటు రేషన్ లబ్ధిదారుల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనికంతటికీ కారణం కొత్త సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టడమేనని తెలుస్తున్నది. వర్షాకాలం నేపథ్యంలో ఆహార భద్రత కార్డులకు జూన్ మాసంలో మూడు నెలల సరుకులను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడం, గతంలో ఉన్న సాఫ్ట్‌వేర్ మార్చడంతో సరుకులు పొందేందుకు ఆహార భద్రత కార్డు దారులకు తిప్పలు తప్పడం లేదు. దీంతో నగరంలోని రేషన్ దుకాణాల ముందు ఆహార భద్రత కార్డుదారులు గంటల తరబడి క్యూ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసే విధానంలో మొదటి రోజు కార్డు దారులు, రేషన్ డీలర్లు నానా ఇబ్బందులు పడ్డారు. ఆతర్వాత కొంచెం కుదుటపడ్డా మళ్ళీ అదే పరిస్థితి నెలకొంది. రోజు కూడా నగరంలో అదే పరిస్థితి నెలకొంది. రేషన్ షాపుల ద్వారా ఆహార భద్రత కార్డుదారులకు సరఫరా చేసేందుకు ఈ పాస్ యంత్రాలను వినియోగిస్తున్నారు. అయితే గతంలో ఉన్న సాఫ్ట్‌వేర్‌ను కొనసాగించకుండా అధికారులు జూన్ మాసం నుంచి నూతన సాఫ్ట్ వేర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. 3 నెలల రేషన్ సరుకులను పంపిణీ చేయాల్సిన జూన్ మాసంలోనే నూతన సాఫ్ట్‌వేర్ ను తీసుకురావడంతో అనేక ఇబ్బందులు తప్పడం లేదని ఆహార భద్రత కార్డు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త సాఫ్ట్ వేర్ కు సంబంధించిన సర్వర్ తరచూ మొరాయించడంతో ఒక్క ఎంట్రీ కి కనీసం 10 నుంచి 15 నిమిషాల సమయం తీసుకోవడం కార్డుదారులను రేషన్ డీలర్లను విసిగెత్తిస్తున్నది.జూన్ మాసంలో పాత సాఫ్ట్ వేర్ ను కొనసాగించి జూలై మాసం నుంచి నూతన సాఫ్ట్ వేర్ ను అందుబాటులోకి తీసుకువస్తే బాగుండేదని డీలర్లు, ఆహార భద్రత కార్డుదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న సాఫ్ట్ వేర్ లో కార్డులోని ప్రతి సభ్యునికి లభించే 6 కిలోల చొప్పున మొత్తం బియ్యం ఒకే ఎంట్రీలో కనిపించేది. నూతన సాఫ్ట్‌వేర్లో 6 కేజీల బియ్యం లో కేంద్రం ఇచ్చే 5 కిలోల బియ్యం ఒక దఫా రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీ బియ్యం మరో దఫాతూకం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఒక కార్డుదారునికి అందించాల్సిన సరుకులను మూడుసార్లు వేలిముద్రలు వేయించుకొని రెండు సార్లు తూకం చేయాల్సిన అవసరం ఏర్పడుతోందని, దీంతోనే సమయం అధికంగా పడుతుందని ప్రజలు వాపోతున్నారు. దీనికి తోడు గతంలో గోడౌన్ల నుంచి సరఫరా అయిన స్టాకులు ఈపాస్ మిషన్ లో ఆటోమేటిక్ గా కనిపించేది కానీ ఈ నూతన సాఫ్ట్ వేర్ విధానం వలన డీలర్ అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

# పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

-మంత్రి పొన్నం ప్రభాకర్

మెహదీపట్నం, జూన్ 5, ప్రభాతవార్త,

భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మొక్కలు నాటితేనే పర్యావరణ సమతుల్యత ఉంటుందని తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్యమండలి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గోల్కొండ ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహిద్దిన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు హాజరై మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ..చెట్లు నీడ ఇవ్వడంతో పాటు మానవునికి కావలసిన ఆక్సిజన్ అందిస్తా యని తెలిపారు. చెట్లను పెంచడం నిరక్ష్యం చేస్తే భవిష్యత్‌లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. వాతావరణంలో కాలుష్యం పెరిగిపోయి ప్రజలు క్యాన్సర్, షుగర్ వ్యాధులను బారినపడి మందులపై ఆధారపడుతున్నారని, కాలుష్యం పెరగకుండా హైదరాబాద్ మరో ఢిల్లీ కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హైదరాబాద్ ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే ఇక్కడ మనం చెట్లు నాటాలని సూచిం చారు. గోల్కొండ ఏరియా హాస్పిటల్ కి వచ్చే వారికి మొక్కలు నాటే అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకట్టలేనిది అన్నారు. చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు.


గోల్కొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే కౌసర్

ఎమ్మెల్యే కౌసర్ మహియుద్దీన్ మాట్లాడుతూ.. గోల్కొండ ఆసుపత్రిలో ప్రతిరోజు 1200 నుండి 1500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, ఆసుపత్రిలో కొత్త భవనం నిర్మించేందుకు 6 కోట్లు, యంత్రాల కొనుగోలు కోసం 1.80 ట్ల రూపాయలు మంజూరైనవని వివరించారు. ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సులు అదనంగా అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ పి. సురేష్, డి సి హెచ్ ఎస్ సూర్య కుమారి, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు , గోల్కోడ ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా తార్నాక జంక్షన్ మూసివేత

-ఎట్టకేలకు తార్నాక జంక్షన్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించిన నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్



ట్రాఫిక్ రద్దీని పరిశీలిస్తున్న నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డెవిస్,డీసీపి అశోక్ కుమార్, ఏసీపీ సంపత్ కుమార్ తధితరులు

తార్నాక, జూన్ 5 ప్రభాతవార్త :

ప్రజల వినతులు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎట్టకేలకు తార్నాక జంక్షన్‌ను మూసివేస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డెవిస్ ప్రకటించారు. ఎప్రిల్ 18న ట్రాయల్ రన్స్‌లో భాగంగా తార్నాక జంక్షను తెరుస్తున్నట్లు మొదట పోలీస్ అధికారులు ప్రకటించి వెంటనే తెరిచారు. అప్పటి నుంచి లాలాపేట్ నుంచి ఓవైపు, ఓ.యూ నుంచి లాలాపేట్ వైపు, హబ్సిగూడ నుంచి మొట్టుగూడ వైపు పూర్తిగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఈ క్రమంలో సమస్యను గుర్తించిన ట్రాఫిక్ అదికారులు సీపీ ఆనంద్‌కు వివరించారు. ప్రజాభిప్రాయాలు సేకరించిన అనంతరం శుక్రవారం నుంచి మూసివేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ మేరకు నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డెవిస్, డీసీపి అశోక్‌కుమార్, ఏసీపీ సంపత్ కుమార్ శుక్రవారం ట్రాఫిక్ రద్దీని మరోసారి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డెవిస్ మాట్లాడుతూ రేపటి నుంచి తార్నాక సిగ్నల్ క్లోజ్ చేస్తున్నామని వెల్లడించారు. సిగ్నల్ రీఓపెన్ చేసినప్పటి నుంచి ట్రాఫిక్ సమస్య పెరిగినట్లు గుర్తించామని, వాహనదారుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా సిగ్నల్ క్లోజ్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రోడ్డు వెడల్పు పనులపై జిహెచ్‌ఎంసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని జోయల్ డేవిస్ వెల్లడించారు. ట్రయల్ రన్స్ సమయంలో మేము అనేక సిమ్యులేటివ్ అధ్యయనాలు, డ్రోన్ స్టడీలు, గూగుల్ డేటా విశ్లేషణ, వివిధ ట్రాఫిక్ సిగ్నల్ సమయాలను పరీక్షించడం, జంక్షన్ వద్ద రోడ్ ఇంజనీరింగ్ అంశాలను పరిశీలించడం, ప్రయాణికుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించడం వంటి కార్యకలాపాలను నిర్వహించామని చెప్పారు. ఈ పరిశీలనలన్నీ ఫలితంగా తర్నాక జంక్షన్ ఫ్లైవోవర్ కింద తెరిచి ఉంచడం సాధ్యం కాదని తాము నిర్ణయానికి వచ్చామన్నారు. ట్రాఫిక్ సమస్యలే కుండా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, సాధారణ రోడ్డు వినియోగదారుల ప్రయోజనం, భద్రత కోసం ఈ జంక్షన్‌ను మూసివేయడం జరుగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ,ఎస్సై నిరంజన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల్,చిన్నరాయుని చెరువులో హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్,జూన్ 5 ప్రభాతవార్త

అల్వాల్ సర్కిల్ పరిధిలోని పాతఅల్వాల్లో వెలసిన పురాతన చిన్నరాయుని చెరువుకు సంబంధించి ఎఫ్టీఎల్లో వెలసిన అక్రమనిర్మాణాలను హైడ్రా యంత్రాంగం కూల్చివేతలు చేపట్టింది. ఈమేరకు గురువారం తెల్లవారుజామునే పోలీసు బందోబస్తు మధ్య ఇట్టి కూల్చివేతలను చేపట్టడం గమనార్హం. జేసీబీ, ఎక్స్‌కావేటర్లతో ఉదయాన్నే చిన్నరాయుని చెరుపు వద్దకు చేరుకున్న హైడ్రా సిబ్బంది చెరువు ఎఫ్టీఎల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. ఇటీవల చిన్నరాయుని చెరువుకు సంబంధించి ఎఫ్టిఎల్‌తో పాటుగా బఫర్ జోన్లో వెలుస్తున్న అక్రమనిర్మాణాలపై స్థానికులు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదుచేయడం జరిగింది. దీంతో పాటుగా చిన్నరాయుని చెరువులో తరచుగా నిర్వహిస్తున్న చెరువు పూడ్చివేతలను సైతం స్థానికులు హైడ్రా దృష్టికి తీసుకురావడం ద్వారా ఆందోళన వ్యక్తంచేశారు. ఈక్రమంలో స్పందించిన హైడ్రా అధికార యంత్రాంగం చెరువు ఎఫ్టిఎల్‌లో వెలసిన నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. ఈ తరుణంలో నిర్మాణదారులకు, హైడ్రా అధికారులకు మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో భారీగా పోలీసులను మోహరించారు. అధికారులతో వాగ్వివాదానికి దిగిన వారితో పాటుగా ఆందోళన చేపట్టిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈకార్యక్రమంలో హైడ్రా అధికార యంత్రాంగంతో పాటుగా రెవెన్యూ సిబ్బంది. పాల్గొన్నారు.

# రసూల్ పుర ఫ్లైఓవర్‌కు భూసేకరణ పూర్తి చేయండి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశం

హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:


సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్

రసూల్ పుర ఫ్లైఓవర్ నిర్మాణానికి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనుల నేపథ్యంలో గురువారం కమిషనర్ సికింద్రాబాద్ జోన్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న బస్ స్టాప్‌లను పరిశీలించారు. రైల్వే సరిహద్దు నుండి 24 మీటర్ల వరకు భూమి అవసరం ఉందని అధికారులు కమిషనర్‌కు తెలియజేశారు. బస్ స్టాప్‌కు ప్రత్యామ్నాయ భూమిని కేటాయించి దానిని తరలించాల్సిన అవసరం ఉందని ప్రాజెక్ట్ ఎస్.ఇ. శ్రీనివాస్ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ హెచ్ సిటీ ద్వా రా రసూల్‌పుర వద్ద చేపట్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణ స్థలాన్ని వెంటనే పరిశీలించి భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఉత్తర ప్రదేశ్‌నుంచి హైదరాబాద్‌కు "ఆల్ఫాజోలం టాబ్లెట్లు"

-హయత్‌నగర్ ఆటోనగర్‌లో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు
-నిందితుల నుంచి రూ.1.80లక్షల టాబ్లెట్లు స్వాధీనం


పట్టుబడ్డ ట్యాబ్లెట్లతో ఎక్సైజ్ అధికారుల బృందం

హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:

నిషేధిత అల్ఫాజోలం టాబ్లెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు ఉత్తరప్రదేశ్ కాన్పూర్ నుంచి తెప్పించి చాలామందికి ఎక్కువ ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని ప్రొ హిబిషన్ అండ్ ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి పేర్కొన్నారు.ఎక్సైజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఇద్దరు నిందితులతో పాటు ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నటువంటి ఆల్ఫాజోలం టాబ్లెట్లను మీడియా ముందు ప్రదర్శించారు. కల్తీకల్లుకు, మత్తు రావడానికి వినియోగించేటువంటి అల్ఫాజోలం టాబ్లెట్లను ప్రభుత్వం గతంలో నిషేధించిందని ఈ మేరకు కొందరు వ్యక్తులు ఇలాంటి అనుమతులు లేకుండా ట్యాబ్లెట్లను వివిధ రాష్ట్రాల నుంచి తెప్పించి పది రూపాయల నుంచి 20 రూపాయలకు ఎలాంటి మందుల చిట్టి లేకుండా అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకున్నట్లు వెల్లడించారు. హయత్ నగర్ లోని ఆటో నగర్ లో డ్రగ్స్ ఉత్తరప్రదేశ్ నుంచి కొరియర్లో రావడంతో వీరందరూ కలిసి మూకడమ్ముడిగా దాడి చేసి టాబ్లెట్లను రికవర్ చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.హైదరాబాద్ కు చెందిన పువ్వాడ లక్ష్మణ్ అన్న కేతుపల్లి మునిశేఖర్ పొద్దుటూరుకు చెందినటువంటి ఇద్దరు వ్యక్తులను టాబ్లెట్లతో పాటు మూడు డిపార్ట్మెంట్లు కలిసి అరెస్ట్ చేశారు.1.80లక్షల టాబ్లెట్లు విలువ సుమారు రూ. ఆరు లక్షల 48 వేల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ఈ మీడియా సమావేశంలో అడిషనల్ కమిషనర్ గురించి తో పాటు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ సరూర్నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఉజ్వల రెడ్డి, రంగారెడ్డి ఏఎస్ జీవన్ కిరణ్ తో పాటు ఇతర సిబ్బంది ఈమీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# నాలాల కబ్జాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

-ప్యాట్నీ, రసూల్‌పురా, చికోటి గార్డెన్స్ ప్రాంతాల్లో పర్యటన

హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:

నాలాల కబ్జాలపై హైడ్రా దృష్టి పెట్టింది.సోమవారం ప్రజావాణిలో నాలాల కబ్జాలపై ఫిర్యాదులను అందుకున్న హైడ్రా గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, ప్రాజెక్ట్ అధికారులతో పాటు కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ముందుగా హస్మత్‌పేట, పికెట్ నాలాలను పరిశీలించారు. ప్యాట్నీ వద్ద 17 మీటర్ల వెడల్పుతో ఉన్న నాలా పై భాగంలో 150 మీటర్ల మేర కేవలం ఆరేడు మీటర్లకే పరిమితం అయినట్టు గుర్తించారు. దీంతో మహేంద్ర హిల్స్, పికెట్, జేబీఎస్, బాలంరాయ్, విమాన్‌నగర్ తదితర ప్రాంతాలు నీట మునుగుతున్నాయని చెబుతూ... పాత చిత్రాలను స్థానికులు చూపించారు. ప్యాట్నీ వద్ద ఇటీవల కాలంలో కాలువను 17 మీటర్ల మేర విస్తరించినా హస్మత్‌పేట, పికెట్ నాలాలు కలిసిన చోట కుంచించుకుపోవడాన్ని స్థానికులు చూపించారు. నాలా కబ్జాలకు గురి కావడంతో వేలాది ఇల్లు ప్రతిసారి నీట మునుగుతున్నాయని వాపోయారు. ఈ మేరకు కంటోన్మెంట్ అధికారులకు గతంలో ఫిర్యాదు చేశామని.. హైడ్రాకు గత సోమవారం ఫిర్యాదు అందజేశామన్నారు. నగరంలో నాల పరిస్థితిపై కిర్లొస్కర్ కమిటీ , కిర్లోస్కర్ కమిటీ, వోయంట్స్ కమిటీ నివేదికలతో పాటు, సర్వే ఆఫ్ ఇండియా, శాటిలైట్ చిత్రాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

**చికోటీ గార్డన్స్‌లోనూ అదే పరిస్థితి..**

ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద వరద ముప్పు అందరికీ తెలిసిందే.. 3 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షం ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్‌తో పాటు.. చికోటీ గార్డెన్స్ ప్రాంతాలు నీట మునిగిన దృశ్యాలు అందరికీ తెలిసినవే. ఇక్కడ 6 మీటర్ల వెడల్పులో ఉన్న వరద కాలువ కొన్ని చోట్ల 4.5 మీటర్ల మేర కబ్జా అయ్యిందని స్థానికులు కమిషనర్‌కు చూపించారు. కొన్ని చోట్ల నాలాను ఇష్టానుసారం ఎవరికి నచ్చినట్టు వాళ్ళు డైవర్ట్ చేశారని ఫిర్యాదు చేసారు. దీంతో అపార్ట్మెంట్లు కూడా నేత మునుగుతున్నాయని వాపోయారు. ప్రకాష్ నగర్ మెట్రో స్టేషన్ పరిసరాల్లో 1.5 మీటర్లకే పరిమితమవ్వడమే కాకుండా.. చికోటీ గార్డెన్స్‌లో మొత్తం కాలువ పూడుకుపోవడంతో వరదనీరు సాఫీగా వెళ్లని తీరును స్థానికులు వివరించారు. 5 సెంటీమీటర్ల మేర వర్షం పడినప్పుడు తమ అపార్టుమెంట్లు, ఇళ్లు ఎలా నీట మునిగాయో సెల్‌ఫోన్లలో ఫొటోలను, వార్తలను చూపించి కబ్జాలను తొలగించాలని కోరారు. అప్పటికప్పుడే జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, హైడ్రా అధికారులతో కమిషనర్ చర్చించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.


నాలా కబ్జా అయిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఎ.వి రంగనాథ్

## గాన గంధర్వుడు ఎస్‌పిబాలు : రచయిత చంద్రబోస్



గాయకుడు ప్రవీణ్‌కుమార్‌కు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో సత్కరిస్తున్న సినీగేయ రచయిత చంద్రబోస్

**చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రవీణ్ కుమార్ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయ గానసభలో నిర్వహించిన గాన విభావరి అలరించింది. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి. సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు కార్యక్రమం జరిగింది. నిర్వా హకులు ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు గాయనీ మణులు మొత్తం 102 గీతాలు ఆలపించారు. 12 గంటలపాటు సాగిన కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ తదితర మూడు రికార్డులు దక్కాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో అస్కార్ అవార్డు గ్రహీత, సినీగేయ రచయిత చంద్రబోస్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, ప్రవీణ్ కుమార్ కు జీనియస్ బుక్ అఫ్ రికార్డు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తో ఘనంగా సత్కరించి అభినందించారు. చంద్రబోస్ మాట్లాడుతూ. ప్రవీణ్ కుమార్ అద్భుత గాయకుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, వినోద్ బాబు, విజయలక్ష్మి, రవికుమార్, బింగి నరేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్ బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఆనంద్‌రావు

**చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా వడ్డపల్లి ఆనంద్‌రావు నియమితుల య్యారు. డివిజన్ భారతీయ జనతా పార్టీలో బూత్ అధ్యక్షుడిగా మొదలుకొని బిజవైఎం డివిజన్ ఉపాధ్యక్షుడిగా, ముషీరాబాద్ అసెంబ్లీ కో కన్వీనంగా బాధ్యతలు నిర్వర్తించి, బీజేపీ గాంధీనగర్ డివిజన్ నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శి గా ఆనంద్ రావు ను నియమించిన సందర్భంగా పార్టీ అధిష్టానానికి ఆనంద్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి డివిజన్ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ఎం.పి రాజ్యసభ, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు డా కె.లక్ష్మణ్, గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌కి, బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనను పార్టీలో అనునిత్యం ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించిన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని వివరించారు.

## నేత్రపర్వంగా సాగిన చండీహోమం


చండీహోమం కార్యక్రమంలో పాల్గొన్న నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పద్మజ తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:** అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం వేదపారాయణ, మండప పున: పూజలు, అమ్మవారి విగ్రహం ఊరేగింపు, చండీహోమం, మూలమంత్ర హోమాలు, ఆవాహితహోమాలు, శ్రీసూక్త, దుర్గాసూక్త, రుద్రహోమాలు, ధాన్యాధివాసము, పుష్పాదివాసము, శయ్యాది వాసాలు, నీరాజన మంత్రపుష్పాలు, చతుర్వేదస్వస్తి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోపూజ తో ప్రారంభమైన కార్యక్రమాలు గణపతి పూజ, పుణ్యావాచనము, పంచగవ్యప్రాశన, దీక్షాధారణ, రుత్విక్‌వరుణ, యాగశాల, నవగ్రహ, సర్వలోభద్రమండప ఆవాహన, అంకురార్పణ, అఖండ దీపారాధన కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. కార్యక్రమంలో నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పద్మజ, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అ యోధ్య, బొల్ల మహేందర్, గ్రంథాలయ అధికారులు వెంకటేశ్వర రెడ్డి, అవినాష్, గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 6న రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుంది.

### దమ్మర పోచంపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సదస్సు


సదస్సులో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

**దుండిగల్, జూన్ 5, ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని దుండిగల్ మునిసిపాలిటి పరిధిలోని దమ్మర పోచంపల్లి గ్రామంలో గురువారం అనగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి ఎస్.యాదగిరి విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డా.పి.రంజిత, డా.బి.భానుకిరణ్ రెడ్డి రైతులకు వివిధ అంశాలపై అవగాహ కల్పించారు. ప్రస్తుత కాలంలో వరి పంట సాగులో తీసుకోవలసిన మెలకువలు, ఎరువులు, చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. మట్టి పరీక్ష చేయించుకోవడం వల్ల ఉపయోగాల గురించి వివరించారు. ప్రస్తుత కాలంలో సాంకేతికంగా వ్యవసాయం చేపట్టాలనీ తద్వారా కూలీల బెడద తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.డీ విద్యార్థిని కావ్య, డి.పోచంపల్లి రైతులు పాల్గొన్నారు.


మణికొండ కేపీఆర్ కాలనీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుతున్న మాజీ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, గంగాధర్, రవికాంత్‌రెడ్డి, ఏర్పుల కుమార్, శ్రవన్ తదితరుల దృశ్యం.



బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ డిగ్రీ, పీజీ కళాశాల(స్వయంప్రతిపత్తి) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించిన దృశ్యం


గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి తదితరులు


"ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మొక్కలు నాటుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ విద్యా సాగర్


ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటుతున్న మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ,తదితరులు


రెజిమెంటల్ బజార్‌లో మొక్కలు నాటుతున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదిరులు


మొక్కలు నాటుతున్న నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమీషనర్ దృశ్యం


లింగయ్య చెరువు వద్ద మొక్కలు నాటుతున్న కమిషనర్ కృష్ణారెడ్డి,తదితరులు


ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మొక్కలు నాటుతున్న కమీషనర్ శరత్‌చంద్ర తదితరులు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యావరణపరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

# పర్యారణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## కన్నులపండువగా శ్రీవేంకటేశ్వరస్వామి షోడశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలు


శ్రీ అలిమేలుమంగా, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి షోడశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాల్లో వివిధ కైంకర్యాలు నిర్వహిస్తున్న అర్చకులు శ్రీనివాసశర్మ తదితరులు

**నాంపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఎస్‌బిహెచ్ కాలనీ గాంధీనగర్‌లో ఉన్న శ్రీసంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి షోడశ వార్షిక అధ్యయన బ్రహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. జూన్ 3 మంగళవారం నుండి 8 ఆదివారం వరకు శ్రీ అలిమేలుమంగా, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారికి వైభవోపేతంగా నిర్వహిస్తున్న విశేష కైంకర్య భాగంగా 5 గురువారం ఉదయం 8గంటలకు ఉత్సవారంభ స్వపనము, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సం గ్రహణం, అంకురారోపణం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, చతుస్థానార్చన, ధ్వజాది హోమం, ధ్వజారోహణం; రాత్రి 7గంటల నుండి నిత్యహోమం, బేరీ పూజ, దేవతాహ్వనము, నిత్యపారాయణాదుల ప్రారంభం ఆలయ అర్చకస్వాముల నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తం, నేత్రపర్వంగా జరిగాయి. రేపు 6 శుక్రవారం ఉదయం 9గంటల నుండి నిత్యహోమం, శ్రీలక్ష్మీ సుదర్శనయాగం, ఎదుర్కోలు ఉత్సవం, నిత్యహోమం; రాత్రి 7గంటల నుండి నిత్యహోమము, రథోత్సవం, శ్రీవారి కళ్యాణోత్సవం; 7 శనివారం ఉదయం 9గంటలకు మహాపూర్ణాహుతి, చక్రస్నానము, కుంభ ప్రోక్షణ; రాత్రి 5గంటలకు శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాపన, ధ్వజారోహణం, రాత్రి 8గంటలకు డోలోత్సవం, కార్యక్రమ పరిసమాప్తి, పండిత సన్మానం, వేద ఆశీర్వచనం; 8 ఆదివారం ఉదయం 8గంటల నుండి శతఘటాభిషేకం తదితర కార్యక్రమాలుంటాయని ఆలయ కమిటీ తెలిపింది.

## ఉత్తమ అధికారి అవార్డును అందుకున్న నార్సింగి కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును అందుకుంటున్న నార్సింగి కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి.

**నార్సింగి, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డిని కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్రస్థాయి ఉత్త అధికారిగా ఎంపిక చేసింది. రాష్ట్రస్థాయి ఉత్తమ కమీషనర్ అవార్డును గురువారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా కృష్ణమోహన్‌రెడ్డి అందుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీలో చెత్త సేకరణ, చెట్ల పెంపకం, ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను వర్మీ కంపోస్టు ఎరువుగా తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. చెత్తను ఎరువుగా మార్చి మొక్కలకు ఎరువుగా ఉపయోగపడేల చేస్తూ కాలుష్యం తగ్గడానికి దోహదపడుతున్నారని, ఇలాంటి వారిని ప్రోత్సహించి, అభినందిస్తే మరింత మంది ఇలాంటి మంచి పని చేసేందుకు ముందుకు వస్తారన్న ఉద్దేశంతో ఈ అవార్డును నార్సింగి మున్సిపల్ కమీషనర్‌కు అందించడం జరిగిందని పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అవార్డులు, అభినందనలు మనం మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది మరింత కష్టపడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయాలని సూచించారు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. అనంతరం కోకాపేట కొత్త చెరువు వద్ద మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డికి అవార్డు రావడం పట్ల నార్సింగి మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## అటవీ, జీవవైవిధ్య, విస్మృత పర్యావరణ క్షీణత అత్యంత ప్రమాదకరం

### -సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సయ్యిద్ అజీజ్ పాషా



కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా అటవీ, జీవవైవిధ్య, విస్మృత పర్యావరణ క్షీణత అత్యంత ప్రమాదకరం అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) మరియు ఆల్ ఇండియా తంజీమ్ ఏ ఇన్సాఫ్ సంయుక్తాధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్ వద్ద ప్రదర్శన నిర్వహించింది. సయ్యిద్ అజీజ్ పాషా తోపాటు ఇస్కఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేఖల గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి ప్రభాకర్, నాయకులు ఎ. విజయ లక్ష్మి, ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మునీర్ పటేల్, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి సురేందర్ తదితరులు ప్లకార్డులు చేతబూని భూమి మనుగడ, మన ప్రాధాన్యత. భూమి అందం మన కర్తవ్యం. ఆకుపచ్చగా ఆలోచించండి, శుభ్రంగా జీవించండి, రేపటి కోసం ఈరోజే భూమిని కాపాడండి అని నినాదాలు చేస్తూ నిర్వహించిన ప్రదర్శన పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, ప్రబలమైన పారిశ్రామికీకరణ, ప్రభుత్వాల తిరోగమన విధానాలు పర్యావరణానికి భారీ ముప్పును కలిగిస్తున్నాయని, దేశంలో 2019 నుండి 2022 వరకు 5.8 మిలియన్ చెట్లు నరికివేయబడ్డాయని, ఉపగ్రహ సర్వేలో 11 పూర్తిగా పెరిగిన చెట్లు నరికివేయబడ్డాయని తెలిందని, దక్షిణ భారతదేశంలోని తెలంగాణ లో అత్యధికంగా 2014 నుండి 2024 వరకు 11,422 హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో రేఖల గోపాల్ , కడారి ప్రభాకర్, మునీర్ పటేల్ ,తదితరులు పాల్గొన్నారు.

## సూట్‌కేస్ మర్డర్.. వీడిన మిస్టరీ..

**కొంపల్లి, జూన్ 5, ప్రభాతవార్త**

బాచుపల్లిలో సంచలనం సృష్టించిన సూట్‌కేస్ మర్డర్ కేసు మిస్టరీ వీడింది. భర్తే ఆమెను హత్యచేసినట్లు అంగీకరించాడు. విజయ్ తోపా (30), తార బెహరా (33) నేపాల్‌కు చెందిన పక్క పక్క గ్రామస్తులు. తార బెహరాకు ఇంతకు ముందే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే కొన్నాళ్లుగా తార బెహరా విజయ్ తోపా తో ప్రేమలో పడి ఎఫైర్ పెట్టుకుంది. ఈ క్రమంలో తార బెహరాను విజయ్ తోపా నేపాల్ నుంచి ఏప్రిల్ 2025లో హైదరాబాద్‌కు తీసుకువచ్చి జూబ్లీహిల్స్ ప్రాంతంలోని స్లమ్స్ కాలనీలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకుని సహజీవనం సాగించాడు. అయితే వృత్తి రీత్యా చైనీస్ ఫాస్ట్ ఫుడ్ మాస్టర్ అయిన విజయ్ తోపా తన ఉపాధి అవకాశాలు నిమిత్తం గత నలభై రోజుల క్రితం నగర శివారు బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీకి తమ నివాసాన్ని మార్చాడు. బౌరంపేట్‌లో గల ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో పని చేస్తూ తారా బెహరాతో కలిసి సహజీవనం చేస్తున్నాడు. అయితే ఈ క్రమంలో తారా బెహరా ప్రెగ్నెంట్ అయింది. ప్రెగ్నెన్సీ విషయంలో ఉంచుకోవాలి అని ఒకరు, వద్దు అబార్షన్ చేసుకోవాలి అంటూ మరొకరూ గత కొద్ది రోజుల నుంచి గొడవలకు దిగారు. ఇలా ఇద్దరి మధ్యలో వస్తున్న మనస్పర్థలు చిలికి చిలికి పెద్దవిగా మారాయి. మే 23 రోజు రాత్రి ఇద్దరి మధ్యలో జరిగిన ఆ గొడవలు పెద్దవిగా మారడంతో కోపోద్రిక్తుడైన విజయ్ తారా బెహరా శవాన్ని మాయం చేయాలనే ప్లాన్‌తో 23న ఉదయం బాచుపల్లిలోని రామ్ దేవ్ బ్యాగ్ స్టోర్‌కు వచ్చి పెద్ద సైజ్‌లో ఉన్న సూట్ కేస్‌ను కొన్నాడు. అనంతరం అక్కడి నుంచి ర్యాపిడో బుక్ చేసుకుని సూట్ కేస్ తీసుకుని వెళ్ళిపో యాడు. అయితే మర్డర్ కేసును ఛేదించేందుకు పోలీసు లు సీసీ కెమెరాలతో పాటు సూట్ కేస్ ఆధారంగా ఏదై నా క్లూ దొరికే అవకాశం ఉందేమో అనే కోణంలో ఎస్ హెచ్ ఓ ఉపేందర్ ఆదేశాల మేరకు క్రైమ్ బృందం రం గంలోకి దిగింది. సూట్ కేస్ కొత్తదిగా ఉండటం, సూట్ కేస్‌కు గోల్డెన్ హ్యాండిల్ బ్రాండ్ ముద్ర ఉండడంతో ఆ దిశగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. నిందితుడిని పట్టుకునేందుకు సూట్ కేసులు అమ్ముతున్న సుమారు 75 షాప్స్ ను కూకట్పల్లి, బాచుపల్లి, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల స్టేషన్ల పరిధిలో వెతికారు. అలా ఆరా తీస్తున్న సమ యంలో బాచుపల్లిలో గల రామ్ దేవ్ బ్యాగ్స్ స్టోర్‌లో నిందితుడు సూట్ కేస్ కొనడం, ర్యాపిడో బుక్ చేసుకు న్న ఫోన్ నెంబర్ లొకేషన్‌ల ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితుడు మర్డర్ చేసి పరారై జూబ్లీహిల్స్‌లోని తన బంధువుల దగ్గర తల దాచుకున్నాడు. ఎట్టకేలకు ఫోన్ సిగ్నల్స్‌తో నిందుతుడిని అదుపులోకి తీసుకోవడంతో సూట్ కేసు మర్డర్ కేసు వీడింది.

## భీమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్


ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల, జూన్ 5, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఔట్ లో శ్రీశ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య తిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గాజులరామారం బాలాజీ లేఔట్ లో కాలనీవాసుల మానసిక ప్రశాంత కోసం, నూతన దేవాలయం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయలలో రాజకీయ, కుల, మత బేధాలు లేకుండా మానసిక మనుగడకు మందిరాలే ముఖ్య మార్గం అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చౌదరిగారి బుచ్చి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, వెంకటేశ్వర్లు, తీర్మాల్, వేణు, కళ్యాణ్, నాగరాజు, ధర్మ, శ్రీధర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### ప్రజలంతా వన మహోత్సవంలో భాగస్వాములవ్వాలి

**- మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**


మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వన మహోత్సవం ర్యాలీలో పాల్గొన్న కమీషనర్ ప్రదీప్ కుమార్, అధికారులు, సిబ్బంది దృశ్యం

**నార్సింగి, జూన్ 5 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలోని ప్రజలంతా వన మహోత్సవంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కమీషర్ ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి తిరుమలహిల్స్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. పారిశుద్య విభాగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న కార్మికులను సన్మానించి, ప్రశంషా పత్రాలు అందజేశారు. పందెన్‌వాగు వద్ద స్వచ్ఛత హీ సేవాలో భాగంగా చెత్తను ఏరివేశారు. అనంతరం తిరుమలహిల్స్ పార్కులో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికను మణికొండలో విజవయంతం చేసేందుకు ప్రజలందరిని భాగస్వాములను చేస్తున్నామని వివరించారు. ప్రజలు తమ ఇళ్ల ముందు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా ఆటోల్లోనే వేయాలని తెలిపారు. వర్షాల వలన వచ్చే వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, మ్యాన్‌హోల్స్ తెరిస్తే, వరద నీరు పోయాక దాన్ని మూసిన తరువాతన కార్మికులు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డిఇఇ శివసాయి, ఏఈ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ధుర్యోదనుని మయసభ-శయన దృశ్య ప్రదర్శన


చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త: తిరుపతి వెంకటకవులు రచన, ఎన్.రామారావు దర్శకత్వం వహించిన ధుర్యోదనుని మయసభ-శయన దృశ్యం పద్యనాటక ప్రదర్శన గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని హనుమంతరావు కళావేదికలో జరిగింది. శ్రీకృష్ణుడుగా చాంగంటి సాయిలక్ష్మి, ధుర్యోధనుడుగా ఎన్.రామారావు, అర్జునుడుగా భాగిశాస్త్రి తమతమ పాత్రలను అద్భుతంగా నిర్వమించారు. అద్భుతంగా ప్రదర్శించిన కళాకారుల సత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం హాజరై సత్కరించగా సభకు జీవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి.వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వి.వెంకటరావు, యువకళావాహిని సంస్థ అధినేత లంక లక్ష్మీనారాయణ, తెలుగు విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు నిర్మల ప్రభాకర్, లోకం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం : ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట,జూన్ 5 ప్రభాతవార్త:** రైల్ నిలయం అంబేద్కర్ నగర్ మురికివాడల్లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న అర్హులైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసి జి+3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు ఎసిద్ధం చేసినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యేతో శ్రీగణేష్‌తో పాటు మారేడ్‌పల్లి తహశీల్దార్‌క్ష బీమయ్య గౌడ్, డిప్యూటీ తహశీల్దార్ గ్రీష్మ, హౌజింగ్ ఏఈ జనార్దన్ నాయక్, వీర భద్రయ్య, సంధ్య రాణి, శ్రీనాథ్, కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్, బస్తీ నాయకులు చిన్న వీరయ్య, బాబురావ్, బాల నర్సింహ్మా, పి.రాజయ్య, జూలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


**సైఫాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రపంచంలోని ఆనేక దేశాలు పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో పాటుపడుతున్నాయని, పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ బయో డీజిల్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు లింగంపల్లి చంద్రశేఖర్ చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చదానికి పెద్దపీటవేస్తున్నామని ప్రకటించడం గర్వకారణమని, అయితే పర్యావరణంపైన పూర్తిస్థాయిలో ప్రభుత్వ పరంగా పెద్ద ఎత్తున ప్రజల్లో చైతన్య కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకోవడానికి వారి వంతు పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి ఏడాది ప్రభుత్వం నిర్వహించాలని, స్కూల్ విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కొలుపుల నరసింహులు,ప్రతినిధులు చక్రధర్, రాజయ్య, సిద్దు పాల్గొన్నారు.

### క్రికెట్ మైదానంలో వ్యభిచారం ..ఎస్‌వోటి పోలీసుల దాడులు

**దుండిగల్, జూన్ 5 ప్రభాతవార్త:** క్రికెట్ మైదానంలో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ముఠాను మేడ్చల్ ఎస్‌వోటి పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారంతో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు సెక్స్‌వర్కర్లు, ఇద్దరు విటులతో పాటు ఒక ఆర్గనైజర్‌ను ఎస్‌వోటి పోలీసులు అదుపులోకి తీసుకొని దుండిగల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ పురపాలిక పరిధిలోని దుండిగల్ తాండాకు చెందిన శివనాయక్(31) తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వ్యభిచార నిర్వహణను ఎంచుకున్నాడు. ఆన్‌లైన్ ద్వారా, తెలిసిన వారి ద్వారా ఇతర ప్రాంతాల నుండి యువతులను రప్పించి వ్యభిచారం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో బుధవారం రాత్రి ఆన్‌లైన్ ద్వారా ఇద్దరు సెక్స్‌వర్కర్లకు డబ్బులు చెల్లించిన శివనాయక్ వారిని రప్పించి గండిమైసమ్మ ప్రాంతానికి చెందిన ఇద్దరు విటులు మనోజ్, వంశీలకు అప్పగించాడు. అనంతరం మనోజ్, వంశీలు సెక్స్‌వర్కర్లను తీసుకొని గండిమైసమ్మ డబుల్‌బెడ్‌రూం సమీపంలో ఉన్న క్రికెట్ స్టేడియంలోకి వెళ్లి వ్యభిచారం చేస్తుండగా ఎస్‌వోటి పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 6 కండోమ్ ప్యాకెట్లు, 6సెల్‌ఫోన్లు, 500రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆన్‌లైన్ వివరాలను సేకరించి దుండిగల్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు. విటుల్లో ఒకరు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్లో పనిచేస్తున్న అధికారి కుమారుడు ఉండగా మరొకరు కానిస్టేబుల్ సోదరుడు కావడం గమనార్హం.

## ప్రమాదవశాత్తు ఎలక్ట్రీషియన్ మృతి

**ముషీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** మోటర్ వైరు ఫ్లగ్ బాక్స్‌లో పెడుతూ విద్యుత్‌ఘాతానికి గురై ఎలక్ట్రీషియన్ మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డేపల్లి మండల్, శాంతి నగర్‌కు చెందిన కే.శివరామ్ (24) ఆటోమొబైట్ షాపులో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కవాడిగూడలో నివాసం ఉంటున్నాడు. బుధవారం రాత్రి దోమలగూడలోని రిలయన్స్ మాన్షన్ బిల్డింగ్ లోని సెల్లార్‌లో నిటిని తీసేందుకు మోటార్ వైరు స్విచ్ బోర్డులో పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తూ షాక్ కొట్టటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లనే ఎలక్ట్రీషియన్ మృతి చెందాడని, మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు షాపు యజమాని విజయ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** పట్టాల పక్కన నడుచుకుంటూ వెళుతుండగా రైలు ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని యువకుడు(25) గురువారం ఉదయం జూకల్ – ఉందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా అదే సమయంలో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదే హాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుని వంటిపై ఆకుపచ్చ రంగు చొక్కా,నీలి రంగు ప్యాంటు ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. మృతుని వివరాల కోసం 9948695948 లో సంప్రదించాలని హెచ్.సి సమ్మయ్య కోరారు.

## అభివృద్దే ధ్యేయం: కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ



ముసారంబాగ్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

**మలక్ పేట ,జూన్ 5 , ప్రభాతవార్త:** అభివృద్ధే తమ ధ్యేయమని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. డివిజన్ లోని గడ్డి అన్నారం, సలీం నగర్, దిల్ షుక్ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 60 లక్షలతో నిర్మించిన రోడ్డు నిర్మాణం పనులను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముసారాంబాగ్ డివిజన్‌లో పాడైపోయిన అంతర్గత రోడ్లు అన్నింటిని నూతనంగా నిర్మించడానికి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రారంభించిన అభివృద్ధి పనులను సుమారు 15 రోజులలో పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. బస్తీలలోని రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించామని, బస్తీలలో అన్ని రోడ్లను నూతనంగా నిర్మించడానికి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ లో మౌలిక వసతులను కల్పించడానికి చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్ రెడ్డి, వర్క్ ఇన్ స్పెక్టర్ సత్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్, నాయకులు యాదగిరి సురేందర్, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, వరప్రసాద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలి: పోల్కం శ్రీనివాస్



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయిన పోల్కం శ్రీనివాస్ తదితరులు

**మలక్ పేట ,జూన్ 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం జల మండలి కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రెటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. జలం మండలి లోని చిన్న కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే రూ. 8. 50 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లోని బకాయిలను చెల్లించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో, చీఫ్ సెక్రటరీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని వినతి



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి వినతిపత్రం అందజేసున్న మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులు.

**వనస్థలిపురం. జూన్ 5.ప్రభాతవార్త.** విజయవాడ హైవే లో చింతలకుంట నుండి ఆటోనగర్ వరకు , భాగ్యలత నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు ఫ్లైఓవర్ లు నిర్మించాల్సిందిగా వివిధ కాలనీ వాసులు రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కాలనీ వాసులతో కలిసి మల్‌రెడ్డి రాంరెడ్డి కలిశారు. జనాభా తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో రద్దీ నియంత్రణ కోసం వెహికల్ అండర్ పాస్ లకు బదులుగా ఫ్లైఓవర్ లు ఎంతో అవసరమని, స్థానిక ప్రజల తరఫున ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు, కాలనీ వాసులకు సులభంగా రోడ్లు దాటేలా ఫ్లైఓవర్ లు నిర్మించాలని రాంరెడ్డి గారు మంత్రి వెంకట్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. మంత్రి వెంకట్ రెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 11, 12 తేదీలలోఢిల్లీకి వెళ్ళినప్పుడు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## అభివృద్ధి పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : రాగుల



ఎఫ్.సి.ఐ. కాలనీలో సి.సి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రాగుల.

**వనస్థలిపురం. జూన్. 5.ప్రభాతవార్త.** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఎఫ్.సి.ఐ. కాలనీలో రూ.56 లక్షల వ్యయం తో నిర్మించనున్న సి.సి.రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలకు మౌళిక వసతులు కల్పించి, ఆదర్శ కాలనీలుగా తీర్చి దిద్దుతానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సైదా, డి. సి. సేవా ఇస్లావత్, వెంకన్న, రాజు, ప్రకాష్, రఘుపతి రెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో రూ. 13.50 లక్షల అభివృద్ధి పనులు



చెంగిచెర్లలో సిసి రోడ్లు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్ , రంగా బ్రహ్మన్న గౌడ్ తదితరులు

**బోడుప్పల్ జూన్ 5 ప్రభాతవార్త ;** చెంగిచెర్ల రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్ అన్నారు . చెంగిచెర్ల కాకతీయ నగర్ కాలనీలో రూ. 13.50 లక్షల సిసి రోడ్లను ప్రభాకర్ గౌడ్ శంకుస్థాపన చేశారు . ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు . ముఖ్యంగా రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , తాగునీరు ,విద్యుత్ కు ప్రాధాన్యతిస్తున్నట్టు వివరించారు . ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్ ,సీనియర్ నాయకులు ఉమేష్ చారి , కట్ట జగన్ కాలనీ అధ్యక్షుడు భరత్ , మంగ పాల్గొన్నారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేరేడ్‌మెట్ డివిజన్‌లోని వివేకానందపురంలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మన్నెగూడలోని ఓ పార్క్ స్థలంలో మొక్కలు నాటుతున్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి




మొక్కలు నాటుతున్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి, అడవి శాఖ అధికారి శరత్ చంద్రారెడ్డి, తదితరులు



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యూ నాగోల్ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న పవన్‌కుమార్, జంగారెడ్డి



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిర్జాదిగూడలో జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న కమిషనర్ త్రిల్లేశ్వరరావు, తదితరులు




ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బోటనీ విభాగం ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న బోటనీ విభాగాధిపతి డాక్టర్ లలిత ఆమె వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, ,విద్యార్థులు, తదితరులు

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు

## ఫోర్త్ సిటీ నిర్మాణంతో ఈస్ట్ జోన్ అభివృద్ధి : మంత్రి శ్రీధర్ బాబు

**ఎల్.బి.నగర్ జూన్ 5 ప్రభాతవార్త:** ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధి ఫోర్త్ సిటీ నిర్మాణంతో రానున్న కొద్దికాలంలోనే పరుగులు పెట్టబోతోందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి ఆ దిశగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. నాగోల్‌లోని హోటల్ జూబ్లీపార్క్ కన్వెన్షన్ హాలులో గ్రేటర్ ఈస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్(గిబా) యూత్‌వింగ్ ఆధ్వర్యంలో ఈస్ట్‌జోన్ పరిధిలోని బిల్డర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిబా యూత్‌వింగ్ అధ్యక్షుడు విక్రమ్‌కుమార్ ఈస్ట్‌జోన్ పరిధిలోని బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తెసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బదిలీ కారణంగా గత రెండేళ్లుగా రియల్ఎస్టేట్ రంగంపై అంతగా దృష్టి సారించలేదని, అయినప్పటికీ దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో రియల్ వ్యాపారం జరిగిందన్నారు. చెమటోర్చి సంపాదించిన కష్టం బూడిదపాలు కాకూడదనే లక్ష్యంతోనే అవినీతి అక్రమాలకు తావివ్వొద్దనే హైడ్రాను ప్రవేశపెట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించడంతో పెట్టుబడిదారులతో పాటు కొందరు రియల్ వ్యాపారులు సైతం ఆందోళన చెందారన్నారు. ఈస్ట్‌జోన్ అభివృద్ధికై 500 నుంచి 1000 ఎకరాల్లో ఒక ఇండస్ట్రీని ఏర్పాటునకు కృషి చేస్తున్నామన్నారు. ఈస్ట్ హైదరాబాద్ లో హైటెక్స్ మాదిరిగా సుమారు 50 ఎకరాల్లో కన్వెన్షన్ ఏర్పాటు చేస్తామని, ఈ విషయమై స్థానిక కలెక్టర్ తో చర్చించామన్నారు. బిల్డర్లు ప్రధానంగా ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్, ఎన్ఓసీ, ఓసీ సమస్యలను సంబంధింత మంత్రి, అవసరమైతే నేరుగా సీఎంతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.



మంత్రి శ్రీధర్ బాబును సన్మానిస్తున్న నిర్వాహకులు

**బిల్డర్స్ బాగుంటేనే నగరం బాగుంటుంది: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

హైదరాబాద్ మహానగర నిర్మాణంలో బిల్డర్స్ పాత్ర ఎంతో కీలకమైనదని, బిల్డర్స్ బాగుంటేనే నగరం బాగుంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఒకప్పుడు ఈస్ట్‌జోన్తో పోలిస్తే వెస్ట్‌జోన్లో భూముల విలువలు చాలా తక్కువగా ఉండేవని, ఇప్పుడు అక్కడి భూమి విలువలు 15 రెట్లకు పైగా ఉన్నాయన్నారు. ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రంగారెడ్డిలను గిబా ఛైర్మన్ టి.నరసింహారావు, అధ్యక్షుడు మారం సతీష్, యూత్‌వింగ్ అధ్యక్షుడు విక్రమ్ కుమార్లు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు. గిబా సభ్యులు అక్షయ్ సాదు, మారం మేఘన, మిడిదిడ్డి మహేష్, సంతోష్ రెడ్డి, వినీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ట్రాన్స్‌ఫామింగ్ టీచర్స్ సమ్మిట్ ముగింపు వేడుకలు

**సైదాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:** భావి భారత పౌరులైన నేటి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సైదాబాద్ మండల డిప్యూటీ డిఇఓ రాధాకృష్ణ అన్నారు. సైదాబాద్ మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఎస్.ఎం.ఆర్.పి.ఎస్.ఏ) ఆధ్వర్యంలో వినయ్ నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహిస్తున్న ట్రాన్స్‌ఫామింగ్ టీచర్స్ సమ్మిట్‌కు రెండవ రోజు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల బాధ్యతలను వివరించారు. యుడైస్ గురించి సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం సమ్మిట్‌లో పాల్గొన్న కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులకు అవార్డులు, సర్టిఫికేట్స్‌ను అందజేశారు. రాబోయే రోజుల్లో మరో సారి టీచర్స్ సమ్మిట్‌ను నిర్వహించాలని తీర్మాణం చేశారు. అంతకు ముందు ప్రొఫెసర్ మసూద్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, భాషపై పట్టు, విద్యార్థి గతంలో చదివిన మీడియం ఏది ఉన్నా వారికి ఇంగ్లీషు మీడియంలో ఎలా బోధించాలనే విషయంపై సమగ్రంగా వివరించారు. ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ లాస్యసాయి సింధు మా ట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులు ఏకాగ్రతతో వింటు న్నారా లేదా గమనించాలని, తలనొప్పి, వినికిడి లోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారా, వ్రాసేటప్పుడు నరాల సంబంధిత సమస్యతో ఏమైన ఇబ్బంది పడుతున్నారా అనేది కూడా ఉపాధ్యాయులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వీరేందర్ బాబు, మెంటర్ ధర్మేందర్ కుమార్, కార్యదర్శి సత్యం, కోశాధికారి మహ్మద్ ఐరిష్ సల్మాన్, సెయింట్ మాజ్ హై స్కూల్ కరస్పాండెంట్ సాజిద్, సెయింట్ డామ్నిక్స్ స్కూల్ కరస్పాండెంట్ అంకిత రెడ్డితో పాటు సైదాబాద్ మండల పరిధిలో గుర్తింపు పొందిన ప్రైవేటు స్కూల్స్ కరస్పాండెంట్స్, ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



టీచర్స్ సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న డిప్యూటీ డిఇఓ రాధాకృష్ణ

## చిలుకానగర్ అన్ని బస్తీలలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట : కార్పొరేటర్ బన్నా

**నాచారం, జూన్ 5 ప్రభాతవార్త :** కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గురువారం జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల డిఈ. వెన్నెల గౌడ్, ఎఈ.రాధికతో రూ. 36 లక్షల వ్యయంతో బీరప్ప గడ్డలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అదికారులను ఆదేశించారు. అదేవిధంగా బస్తీ వాసులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని బీరప్ప గడ్డ సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో బస్తీ వాసులకి కొత్త సీసీ రోడ్డు అందుబాటులోకి తెచ్చే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయణరెడ్డి, మార్కా శీను, , గణేష్, పెట్టాల శీను, శ్యామ్, బాలు, బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోకొండ జగన్ కార్యదర్శి పిట్టల రామచందర్, వారి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న కార్పోరేటర్ బన్నాల గీత ముదిరాజ్

## నాదర్‌గుల్ కాసువాగు రైతుల భూములను లాక్కోవాలని చూస్తే సహించం

**సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త:** నాదర్‌గుల్ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 119 (613 )కు సంబంధించిన కాసువాగు రైతులపై దౌర్జన్యాలు చేసి భూములను లాక్కోవాలని చూస్తే సహించేది లేదని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ హెచ్చరించారు. ఒక వేళ రైతులపై దాడులను చేస్తే బిజెపి ఆధ్వర్యంలో బాధ్యులపై ప్రతి దాడులు చేయడానికి కూడా వెనుకాడని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కిందకు వచ్చే నాదర్‌గుల్ సర్వే నెంబర్ 119 (613)కు చెందిన భూముల విషయంలో గురువారం కలకలం రేగింది. భూములను ఆక్రమించుకోవడానికి వచ్చిన కొందరు ప్రైవేటు వ్యక్తులు గుండాలతో వచ్చి తమపై దాడులు చేశారని స్థానిక కాసువాగు రైతులు ఆందోళన గురై ఈ విషయాన్ని అందెల శ్రీరాములు యాదవ్ దృష్టికి తెచ్చారు. అయితే అందెల నివాసం వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు, గ్రామస్తులతో కలిసి శ్రీరాములు యాదవ్ సంఘటనా స్థలానికి తరలివెళ్లే ప్రయత్నంలో ఉండగా అప్పటికే సమాచారం అందుకున్న ఎసిపి, ఇన్స్‌పెక్టర్లు పోలీసు సిబ్బందితో వచ్చి నిలువరించారు. ఈ మేరకు ఆయనను హౌస్ అరెస్టు చేశారు. కాసువాగు రైతులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలికాగా నాదర్‌గుల్ కాసువాగు భూముల రైతులపై దౌర్జన్యం చేసి దాడులకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సొసైటీ మాజీ ఛైర్మన్ పెత్తుల్ల పుల్లారెడ్డి, పలువురు రైతులు, మహిళా రైతులు, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కాసువాగు రైతులపై దౌర్జన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

## కాలుష్య నియంత్రణ మండలి పోటీల్లో జాగృతి అభ్యుదయ సంఘానికి ప్రథమ,తృతీయ బహుమతులు



కాలుష్య నియంత్రణ మండలి పోటీల్లో విజేతలతో మంత్రి కొండా సురేఖ తదితరులు.

**వనస్థలిపురం. జూన్. 5.ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పోటీల్లో వనస్థలిపురం జాగృతి అభ్యుదయ సంఘానికి రాష్ట్ర స్థాయి ప్రథమ, తృతీయ బహుమతులు లభించాయి. జూన్ 5, పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒక్కసారి వాడి పాడేసే ప్లాస్టిక్ వస్తువుల కాలుష్యం నియంత్రణ ఆవశ్యకత పై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవల నిర్వహించిన పోటీల్లో నాటికల విభాగంలో వనస్థలిపురం జాగృతి గ్రీన్ సోల్జర్స్ ప్రదర్శించిన గంగా నాటికకు ప్రథమ, తృతీయ బహుమతులు లభించాయి. గురువారం కాలుష్య నియంత్రణ మండలి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం ప్రథమ విజేతలు జీవన, అనూష, మణికంఠ, చంద్రశేఖర్, సిద్దిక్ష, తృతీయ విజేతలు అక్షిత, మహాలక్ష్మీ, నిహారిక, శ్రద్ధ, సాయి అక్షయ్ లు మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా బహుమతులు అందుకున్నారు. జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ ,కార్యదర్శి రవికుమార్, శ్యామల దేవి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా చైతన్య కుమార్



సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా బాధ్యతలు చేపట్టిన చైతన్య కుమార్

**సైదాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:** సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా ఎస్.చైతన్య కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ సిటి ఎస్‌బిలో డిసిపిగా ఉన్న చైతన్యకుమార్‌ను సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా బదిలీ చేశారు. ఇక్కడ డిసిపిగా ఉన్న పాటిల్ కాంతిలాల్ సుభాష్‌ను కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పిగా బదిలీ చేశారు. సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా బాధ్యతలు చేపట్టిన చైతన్య కుమార్‌ను అడిషనల్ డిసిపి శ్రీకాంత్, ఎసిపిలు, ఎస్‌హెచ్‌ఓలు, డిఐలు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్ర శేఖర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం



చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్ జూన్ 5 ప్రభాతవార్త:** సామాజిక సంస్కర్త కడారి చంద్ర శేఖర్ రెడ్డికి అమెరికాలోని టెక్సాస్ డల్లాస్‌లో డేస్ప్రింగ్ థియోలాజికల్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు ను ప్రకటించింది. ఈ అవార్డును హైదరాబాద్‌లోని సూర్యలోక కాంప్లెక్స్‌లో జిఎస్‌హెచ్ఎస్‌టిపి చైర్మన్ డాక్టర్ ఎం.వరప్రసాద్ ప్రదానం చేశారు. విద్య, సామాజిక సేవలకు చంద్రశేఖర్‌రెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా సత్కారం జరిగింది. గత 25 సంవత్సరములుగా 10వేల మందికిపైగా విద్యార్థులకు సాధికారత కల్పించారు. సమ్మిళిత విద్య పట్ల ఆయన నిబద్ధత వెనుకబడిన పిల్లలకు అందించే విస్తృత మద్దతులో ప్రతిబింబించింది.

## మైనారిటీ కురు వృద్ధ నేత సాలేబామ్ మృతి

**సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట్ గ్రామానికి చెందిన విశ్రాంత రాజకీయ కురు వృద్ధుడు, పూర్వ సరూర్‌నగర్ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు, కొత్తపేట్ మాజీ సర్పంచ్ సాలేబామ్ (87) మృతి చెందారు. దీర్ఘకాల అనారోగ్యంతో ఉన్న ఆయన గురువారం మధ్నాహ్నం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. పాత సరూంౕనగర్ మండల పరిషత్‌కు సామల రంగారెడ్డి ఎంపిపిగా ఉన్న సమయంలో సయ్యద్ బామ్ 1995 నుండి 2000 వరకు కో-ఆప్షన్ సభ్యునిగా పని చేశారు. ఆ తర్వాత కొత్తపేట్ గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. బార్కాస్‌కు ఆనుకొని ఉన్న కొత్తపేట్ కు చెందిన సాలేబామ్ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచి సరూర్‌నగర్ మండల అభివృద్ధి, కొత్తపేట్ గ్రామాభివృద్ధికి కృషి చేశారు. అయితే సాలేబామ్ మృతి పట్ల కొత్తపేట్‌లో విషాదఛా యలు అలముకున్నాయి. ఆయన మృతి పట్ల సరూర్‌నగర్ మాజీ ఎంపిపి, బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్ సామల రంగా రెడ్డి, మాజీ జడ్పీటిసి సిల్వేరి సత్తయ్య సంతాపం తెలిపారు. సాలేబామ్ అంత్యక్రియలు శుక్రవారం మధ్నాహ్నం బార్కస్ బడే ఖబరస్థాన్‌లో జరుగుతాయని ఆయన కుమారుడు ఖైసర్ బామ్ తెలిపారు.

## వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, జూన్ 5 ప్రభాతవార్త :** నాచారంలో డివిజన్ లో రూ. 30 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బీఎల్ఆర్ శంకుస్థాపనలు చేశారు. ముఖ్యంగా నాచారం డివిజన్‌లోని సాయినగర్‌లో రూ. 5 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు, అదేవిదంగా ఇందిరానగర్ వీధి నెంబర్ 11, 12లలో రూ. 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పనులకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాచారం డివిజన్లో ఇలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు కానీ సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ. కీర్తి మరియు వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ జలమండలి సిబ్బంది మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు ఇందిరానగర్ వాసులు అలాగే సాయి నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## హోటళ్లలో డిప్యూటీ మేయర్ ఆకస్మిక తనిఖీలు



తార్నాకలోని తాజా కిచన్ హోటల్లో అధికారులతో కలిసి తనిఖీ నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, జూన్ 5 ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్ పరిధిలో హోటల్స్, టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో పలు హోటల్స్‌లో ఆహార శుభ్రత, నాణ్యత, పారిశుద్ధ ప్రమాణాలు పాటించే విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ హోటల్స్ యాజమానులు, సిబ్బందితో ఆహార నాణ్యతను కచ్చితంగా మెరుగుపరచాలని, ఫుడ్ సేఫ్టీ రెగ్యులేషన్స్‌ను ఖచ్చితంగా పాటించాలని, అలాగే పరిశుభ్రతను అన్ని విధాలుగా కొనసాగించాలని సూచించారు.

## బడంగ్‌పేట్‌లో పర్యావరణ దినోత్సవం



మహిళలతో కలిసి మొక్కలు నాటుతున్న బడంగ్‌పేట్ కమీషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కమీషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ కోమటికుంట వద్ద మొక్కలు నాటారు. కార్పొరేషన్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది, మెప్మా రీసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక గ్రూపు మహిళలతో కలిసి కమీషనర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్ సుందర్, డిఇఇ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్‌రెడ్డి, మేనేజర్ బొమ్మ నాగేశ్వర్‌రావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మౌనిక, వార్డు ఆఫీసర్లు, పారిశుధ్య సిబ్బంది, ఆర్‌పిలు, స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో విమెన్ ఫర్ ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం




నాటిన మొక్కకు నీరు పోస్తున్న మీర్‌పేట్ కమీషనర్ జ్ఞానేశ్వర్

**సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గురువారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విమెన్ ఫర్ ట్రీ ప్లాంటేషన్ పేరిట కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై నిర్వహించారు. కార్యక్రమాల్లో మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్, పర్యావరణ ఇంజనీర్‌రాము, టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ లక్ష్మయ్యపాల్గొన్నారు.